పంచవర్ష ప్రణాళికల అమలు.. పరిశీలన..

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసుకోవటానికి ప్రణాళిక బద్ధ కృషి అవసరమని భావించింది. అందుకు అనుగుణంగానే సోవియట్ రష్యా స్ఫూర్తితో దేశంలో పంచవర్షప్రణాళికలను ప్రవేశపెట్టారు. ఆర్థికాభివృద్ధి, స్వయం సమృద్ధి, సాంఘిక న్యాయం ధ్యేయంగా దేశంలో పంచవర్ష ప్రణాళికలను అమలు చేస్తున్నారు. వివిధ ప్రణాళికల్లో వివిధ లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. స్వాతంత్ర్యానంతరం అమలు చేసిన ప్రణాళికలను ఒక్కసారి పరిశీలిస్తే..

దేశంలో గడచిన ఆరు దశాబ్దాలుగా ప్రణాళికలను అమలు చేస్తున్నారు. ఈ ప్రణాళిక యుగాన్ని పరిశీలిస్తే.. నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో దేశం చాలావరకు విఫలమైందని చెప్పొచ్చు. దీనికి చాలా కారణాలున్నాయి. వాటిల్లో ప్రధానమైంది.. నిర్దేశించుకున్న లక్ష్యాలకనుగుణంగా వనరుల పంపిణీ జరగకపోవడం. ప్రణాళికల అమలు కాలంలో స్థూలదేశీయోత్పత్తిలో వృద్ధి పెరిగినప్పటికీ.. అదే సమయంలో వివిధ రంగాల్లో చోటుచేసుకున్న ఒడుదుడుకులు ప్రధాన సమస్యగా పరిణమించాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగినప్పటికీ ఆ రంగంలో స్వయం సమృద్ధి సాధ్యం కాలేదు. ఎనిమిదో ప్రణాళిక నుంచి ప్రభుత్వరంగ పెట్టుబడులు తగ్గినందు వల్ల వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సంక్షోభం ఏర్పడింది. ప్రణాళికా యుగంలో దేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల ఆదాయాలలో వ్యత్యాసాలు ఏర్పడ్డాయి. ఈ అంతరం కేవలం ప్రాంతాలకే పరిమితం కాలేదు. వివిధ వర్గాల మధ్య ఆదాయం, విద్య, ఆరోగ్య రంగాల్లో అసమానతలు విపరీతంగా పెరిగాయి.

వివిధ ప్రణాళికలు– లక్ష్యాలు:

దేశంలో ఆహార కొరత, ముడి సరుకుల కొరతను నివారించే ఉద్దేశంతో మొదటి ప్రణాళికలో వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారు. తదనుగుణంగా వనరుల కేటాయింపులో వ్యవసాయం, నీటి పారుదలకు ప్రాధాన్యమిచ్చారు. ఈ ప్రణాళికను అన్ని లక్ష్యాలు సాధించిన ప్రణాళికగా పరిగణించవచ్చు. రెండో ప్రణాళికలో భారీ పారిశ్రామికీకరణకు ప్రాధాన్యమిచ్చారు. రూర్కెలా, భిలాయ్, దుర్గాపూర్‌లలో భారీ ఇనుము ఉక్కు కర్మాగారాలు స్థాపించారు. 1958లో హోమీ జె.బాబా (homi j. bhabha) అధ్యక్షతన అటామిక్ ఎనర్జీ కమిషన్ ఏర్పాటు చేశారు. మూడో ప్రణాళిక మాత్రం దేశాన్ని స్వయం సమృద్ధిగల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. చైనా, పాకిస్థాన్‌తో యుద్ధాలు, ప్రణాళిక చివరి రెండేళ్లు కరవు కాటకాల కారణంగా లక్ష్యాల సాధనలో ఈ ప్రణాళిక పూర్తిగా విఫలమైందని చెప్పొచ్చు.



మూడో ప్రణాళిక అనుభవంతో వెంటనే నాలుగో ప్రణాళికను ప్రకటించకుండా ప్రణాళికా విరామం (1966 –69) అవలంబించారు. స్థిరత్వంతో కూడిన వృద్ధి, స్వయం సమృద్ధి లక్ష్యంతో నాలుగో ప్రణాళిక 1969 ఏప్రిల్ 1న ప్రారంభమైంది. ఇదే ప్రణాళిక కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే అత్యంత కీలక సంఘటన 14 వాణిజ్య బ్యాంకుల (1969 జులై 19న) జాతీయీకరణ చేయడం. చిన్న రైతుల అభివృద్ధి ఏజెన్సీ,ఉపాంత రైతులు, వ్యవసాయ కార్మికుల అభివృద్ధి ఏజెన్సీ, దుర్భిక్ష పీడిత ప్రాంతాల కార్యక్రమాన్ని ఇదే ప్రణాళికలో ప్రారంభించారు. ఐదో ప్రణాళిక పేదరిక నిర్మూలనను లక్ష్యంగా తీసుకొంది. అంత్యోదయ, కనీస అవసరాల కార్యక్రమం, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, ఎడారి ప్రాంత అభివృద్ధి పథకం, పనికి ఆహార పథకాలను ఈ ప్రణాళికలో ప్రవేశపెట్టారు. ఆరో ప్రణాళిక పేదరిక నిర్మూలన. నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా స్వయంఉపాధి, వేతన ఉపాధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఏడో ప్రణాళిక ఆర్థిక వృద్ధి, ఆధునికీకరణ, స్వయంసమృద్ధి లక్ష్యంగా రూపొందింది. ఈ ప్రణాళికలో జవహర్ రోజ్‌గార్ యోజన (JRY), నేషనల్ రోజ్‌గార్ యోజన (NRY), ఇందిరా ఆవాస్ యోజన కార్యక్రమాలను ప్రారంభించారు.

దేశంలో ప్రారంభించిన నూతన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ఎనిమిదో ప్రణాళిక ప్రారంభమైంది. ఈ ప్రణాళికలో మానవాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. తదనుగుణంగా ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన (పీఎంఆర్‌వై), ఉపాధి హామీ పథకాలను ప్రవేశ పెట్టారు. తొమ్మిదో ప్రణాళికలో సామాజిక న్యాయంతో కూడిన అభి వృద్ధి లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్

ప్రణాళికలలో ప్రభుత్వ పెట్టుబడి

ప్రణాళిక	మొత్తం పెట్టుబడి (జి.డి.పి. మార్కెట్ ధరల వద్ద శాతంలో)	ప్రైవేటు పెట్టుబడి (జి.డి.పి. మార్కెట్ ధరల వద్ద శాతంలో)	ప్రభుత్వ పెట్టుబడి (జి.డి.పి. మార్కెట్ ధరల వద్ద శాతంలో)	ప్రభుత్వ పెట్టుబడి (మొత్తం పెట్టుబడిలో శాతం)
ఎనిమిదో ప్రణాళిక (1992–1997)	24.4	15.9	8.5	34.7
తొమ్మిదో ప్రణాళిక (1997–2002)	24.3	1.3	7.0	29.0
పదో ప్రణాళిక (2002–2007)	32.1	25.1	7.1	22.0
పదకొండో ప్రణాళిక(2007–20012)	36.7	28.7	8.0	21.9

గార్ యోజన, స్వర్ణజయంతి షహరీ రోజ్‌గార్ యోజన పథకాలను ఈ ప్రణాళికలోనే ప్రారంభించారు. పదో ప్రణాళిక (ఏప్రిల్1, 2002 నుంచి మార్చి 31, 2007 వరకు)లో అసమానతల తొలగింపునకు పెద్ద పీటవేశారు. పదకొండో ప్రణాళిక (ఏప్రిల్ 1, 2007 నుంచి మార్చి 31, 2012) సమ్మిళిత వృద్ధి(inclusive growth)ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రణాళికలో వనరుల కేటాయింపులో సాంఘిక రంగానికి ప్రాధాన్యమిచ్చారు.

నమూనా ప్రశ్నలు

1. ప్రణాళికలు చివరిగా ఎవరి ఆమోదం పొందాలి?
   ఎ) ప్రణాళిక సంఘం బి) జాతీయాభివృద్ధి మండలి
   సి) రాష్ట్రపతి డి) ప్రధానమంత్రి
2. జాతీయ ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేసిన సంవత్సరం?
   ఎ) 1938 బి) 1950
   సి) 1951 డి) 1952
3. మూడోపంచవర్ష ప్రణాళికను ఎవరి వృద్ధి నమూనా ప్రకారం రూపొందించారు?
   ఎ) డి.డి. ధర్ బి) అగర్వాల్
   సి) నియోగి డి) అశోక్ మెహతా
4. హరడ్ డోమర్ వృద్ధి నమూనాను ఏ ప్రణాళికలో తీసుకున్నారు?
   ఎ) మొదటి, ఐదో ప్రణాళిక బి) మొదటి, ఆరో ప్రణాళిక
   సి) మొదటి, తొమ్మిదో ప్రణాళిక డి) మొదటి, పదో ప్రణాళిక
5. భారతదేశంలో ప్రణాళికబద్ధ ఆర్థిక వ్యవస్థ ఉండాలని సూచించిందెవరు?
   ఎ) నెహ్రూ బి) గాంధీ
   సి) కె.సి.పంత్ డి) విశ్వేశ్వరయ్య
6. చిత్తరంజన్ లోకోమోటివ్ కర్మాగారాన్ని ఏ ప్రణాళికలో స్థాపించారు?
   ఎ) మొదటి బి) రెండో
   సి) మూడో డి) నాలుగో
7. భిలాయ్ ఇనుము- ఉక్కు కర్మాగారం ఏ రాష్ట్రంలో ఉంది?
   ఎ) మధ్యప్రదేశ్ బి) ఒడిషా
   సి) ఛత్తీస్‌గఢ్ డి) మహారాష్ట్ర
8. దేశంలో ప్రస్తుతం అమలు చేస్తోన్న ప్రణాళిక విధానం?
   ఎ) నియంతృత్వ ప్రణాళిక విధానం
   బి) గ్రామీణ ఉపాధి విధానం
   సి) సూచనాత్మక ప్రణాళిక విధానం
   డి) పైవేవీ కావు
9. 2012 నాటికి మొత్తం భూభాగంలో అటవీ విస్తీర్ణం ఎంత ఉండాలని లక్ష్యంగా నిర్దేశిం చుకున్నారు?
   ఎ) 27 శాతం బి) 33 శాతం
   సి) 35 శాతం డి) 36 శాతం
10. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT)లను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    ఎ) 1951 బి) 1953
    సి) 1954 డి) 1956
11. అటామిక్ ఎనర్జీ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం?
    ఎ) 1958 బి) 1968
    సి) 1978 డి) 1988
12. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు ఏ ప్రణాళికలో ఏర్పాటయ్యాయి?
    ఎ) మొదటి బి) రెండో
    సి) మూడో డి) నాలుగో
13. ఆహారం-పని-ఉత్పాదకతకు ఏ ప్రణాళికలో ప్రాధాన్యమిచ్చారు?
    ఎ) ఏడు బి) ఎనిమిది
    సి) తొమ్మిది డి) పది
14. రావ్, మన్మోహన్ ఆర్థిక నమూనాగా ఏ ప్రణాళికను పేర్కొనవచ్చు?
    ఎ) ఐదు బి) ఆరు
    సి) ఏడు డి) ఎనిమిది
15. ప్రణాళికల్లో ప్రభుత్వరంగ పెట్టుబడికి మార్గం?
    ఎ) స్వదేశీ బడ్జెటరీ వనరులు బి) విదేశీ సహాయం
    సి) లోటు బడ్జెట్ డి) పైవన్నీ
16. 11వ ప్రణాళికలో ఉమ్మడి ప్రభుత్వ రంగ పొదుపు లక్ష్యం జీడీపీలో ఎంత శాతం?
    ఎ) 4.5 బి) 4.6 సి) 4.7 డి) 4.8
17. 11వ ప్రణాళికలో పొదుపు రేటు లక్ష్యం జీడీపీలో..?
    ఎ) 34.5 శాతం బి) 34.8 శాతం
    సి) 35.5 శాతం డి) 36.7 శాతం
18. 2012 నాటికి శిశుమరణాలు ప్రతి వెయ్యి జననాలకు?
    ఎ) 26 బి) 27 సి) 28 డి) 29
19. తొమ్మిదో ప్రణాళికలో పారిశ్రామిక రంగం లో వృద్ధి తగ్గడానికి కారణం?
    ఎ) ప్రైవేట్ పెట్టుబడులు పెరగడం
    బి) బహుళ జాతి సంస్థల్లో వృద్ధి తగ్గడం
    సి) గ్రామీణ పరిశ్రమల ఏర్పాటులో వైఫల్యం
    డి) తయారీ ఉత్పత్తుల వృద్ధి తగ్గడం
20. కింది వాటిలో స్వయం ఉపాధి పథకం కానిది
    ఎ) జవహర్ రోజ్‌గార్ యోజన
    బి) పీఎం రోజ్‌గార్ యోజన
    సి) ఐఆర్‌డీపీ
    డి) ట్రైసం (TRYSEM)
21. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రారంభించిన కార్యక్రమం?
    ఎ) పీఎం గ్రామోదయ యోజన
    బి) రాష్ట్రీయ సమ వికాసయోజన
    సి) అంత్యోదయ డి) అన్నపూర్ణ
22. ఇందిరా ఆవాస్ యోజన కార్యక్రమ లక్ష్యం?

ఎ) దారిద్ర్యనిర్మూలన బి) ఉపాధి కల్పన
సి) గ్రామాల్లో గృహ నిర్మాణం డి) ఆరోగ్య భద్రత

23.గ్రామాల్లో వాటర్‌షెడ్‌ల నిర్మాణం కోసం కేంద్రం ప్రారంభించిన పథకం?
ఎ) స్వజలధార బి) హరియాలి
సి) నెహ్రూరోజ్‌గార్ యోజన డి) గంగాకళ్యాణ్ యోజన

24.స్వయం ఉపాధి పథకాల్లో గ్రామీణ ప్రాంత యువకులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంవత్సరం?
ఎ) 1979 ఆగస్ట్ 15 బి) 1979 నవంబర్ 1
సి) 1979 డిసెంబర్ 1 డి) 1979 డిసెంబర్ 31

25.11వ ప్రణాళికలో మొత్తం ప్రభుత్వ రంగ వ్యయం?
ఎ) రూ. 36,44,718 కోట్లు బి) రూ. 36,44,900 కోట్లు
సి) రూ. 36,54,718 కోట్లు డి) రూ. 36,64,718 కోట్లు

26.11వ ప్రణాళికలో వనరుల కేటాయింపులో మొత్తం ప్రాధాన్యతా రంగానికి లభించిన వనరులు శాతంలో?
ఎ) 70 బి) 74.03 సి) 75 డి) 76

27.10వ ప్రణాళికలో వ్యవసాయరంగం సాధించిన సగటు వృద్ధి?
ఎ) 2 శాతం బి) 2.1 శాతం
సి) 2.2 శాతం డి) 2.3 శాతం

28.10వ ప్రణాళికలో ఇంక్రిమెంటల్ (incremental) మూల ధన -ఉత్పత్తి నిష్పత్తి?
ఎ) 4.2 శాతం బి) 4.3 శాతం
సి) 4.5శాతం డి) 4.7 శాతం

29.ఏ ప్రణాళికలో భక్రానంగల్, హీరాకుడ్ డ్యామ్‌లను ప్రారంభించారు?
ఎ) 1వ బి) 4వ సి) 5వ డి) 6వ

30.10వ ప్రణాళిక కాలం?
ఎ) 1992-97 బి) 1997-2002
సి) 2002-07 డి) 2007-12

సమాధానాలు

1	బి	2	ఎ	3	డి	4	బి
5	డి	6	ఎ	7	సి	8	సి
9	బి	10	డి	11	ఎ	12	సి
13	ఎ	14	డి	15	డి	16	ఎ
17	బి	18	సి	19	డి	20	ఎ
21	బి	22	సి	23	బి	24	ఎ
25	ఎ	26	బి	27	డి	28	బి
29	ఎ	30	సి				